క్లుప్తంగా

ఎమ్మెల్యే జోగు రామన్న ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

కైలాస్‌నగర్: ముదిరాజ్‌లను కించపరిచే విధంగా మాట్లాడిన అధికార పార్టీ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జోగు రామన్న డిమాండ్ చేయడం హర్షనీయమని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు శివయ్య అన్నారు. గురువారం ఎన్టీఆర్ చౌక్‌లో ఎమ్మెల్యే ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకునేంత వరకు ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రవీణ్, శివ, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మాలీల ఎస్టీ హోదా జీవో విడుదల చేయాలి

ఆదిలాబాద్‌రూరల్: సీఎం కేసీఆర్ శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా మాలీల ఎస్టీ హోదా జీవోను విడుదల చేయాలని అఖిల భారతీయ మాలీ మహాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పేట్కులే డిమాండ్ చేశారు. ఎస్టీ హోదాపై మాలీ కులస్తులు గత కొన్నేళ్లుగా పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు 10 శాతం గిరిజన రిజర్వేషన్లలో మాలీలకు చోటు కల్పిస్తూ జీవో విడుదల చేయాలన్నారు. మాలీ కులస్తులు పోడు భూములు సాగు చేసుకుంటున్నారని, వాటికి పట్టాలు లేక ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమావేశంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దివ్యాంగుల ఆందోళన



నిరసన తెలుపుతున్న దివ్యాంగులు

కైలాస్‌నగర్: దివ్యాంగులకు జిల్లా కేంద్రంలో ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. ఇందులో భాగంగా గురువారం బక్రీద్, ఏకాదశి పండుగలు ఉన్నప్పటికీ తమ నిరసనను కొనసాగించారు. కలెక్టర్, ఎమ్మెల్యే జోగు రామన్నలు స్పందించి కాలనీ ఏర్పాటు గురించి ప్రకటన చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ నాయకులు ఇమ్రాన్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

గురు పూర్ణిమ వేడుకలు విజయవంతం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇంద్రవెల్లి: మహారాష్ట్రలోని యావత్‌మాల్‌లో జూలై 3న మాతం ఋషి ఆశ్రమం కాసోలా (పుసద్) ఋషి సద్గురు గజానంద్ మావులి ఆధ్వర్యంలో నిర్వహించే గురు పూర్ణిమ వేడుకలకు భక్తులు తరలివెళ్లి విజయవంతం చేయాలని ఇంద్రవెల్లి గ్రామ పటేల్, పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె అన్నారు. గురువారం మండల కేంద్రంలో భక్తులతో వేడుకల కరపత్రాలు ఆవిష్కరించారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మాతంగ్ ఋషి భక్తులు దత్తా మహరాజ్, లింగంపల్లి గంగన్న, అరికిల్ల అశోక్, మోతే రాజన్న, నర్సయ్య పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక ఆచరణ అత్యంత శ్రేష్ఠం

ఆదిలాబాద్: ఆధ్యాత్మిక ఆచరణ అత్యంత శ్రేష్ఠమని శ్రీగురుమదనానంద సరస్వతీ పీఠాధీశ్వరులు మాధవానంద సరస్వతీస్వామి పేర్కొన్నారు. చాతుర్మాస దీక్షలో భాగంగా కాశీకి పయనమవుతున్న ఆయన గురువారం జిల్లా కేంద్రంలో విశ్రమించారు. శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో భక్తుల దర్శనార్థం ఆగారు. ఈ సందర్భంగా తొలి ఏకాదశి పర్వదినం విశిష్టతను ఆయన భక్తులకు వివరించారు. హిందూ ధర్మంలో చాతుర్మాస దీక్షలకు ఎంతో ప్రాధాన్యం ఉందని తెలిపారు. ప్రజలు నిత్యం ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని సూచించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మఠాధిపతి శ్రీశ్రీశ్రీ యోగానంద సరస్వతీస్వామి, ఆలయ ప్రధాన అర్చకుడు శశిభూషణ్ పాండే తదితరులున్నారు.

అన్నదానం

ఆదిలాబాద్‌టౌన్: రిమ్స్‌లో వైద్య చికిత్సల కోసం వచ్చే రోగుల సహాయకులకు భోజన వసతిని కల్పించి, అండగా నిలవడం అభినందనీయమని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. రిమ్స్ ఆవరణలోని సత్యసాయి నిత్యాన్నదాన ట్రస్ట్ ద్వారా చేపట్టే అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం తన తండ్రి జోగు ఆశన్న జ్ఞాపకార్థం ఎమ్మెల్యే అన్నదానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బండారి సతీష్, కుమ్రరాజు, నల్ల మహేందర్ పాల్గొన్నారు.



ఆదిలాబాద్: ప్రార్థన చేస్తున్న ముస్లింలు

ఘనంగా బక్రీద్

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సంప్రదాయ దుస్తులు ధరించి, ఉదయమే ఈద్గా, మసీదుల వద్దకు చేరుకున్నారు. మత పెద్దలు మత సందేశం వినిపించారు. అనంతరం ముస్లింలు పరస్పరం ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



శుభాకాంక్షలు తెలుపుతున్న సాజిద్‌ఖాన్



తాంసి: ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



బోథ్: శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



నేరడిగొండ: ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ఉట్నూర్‌రూరల్: హస్నాపూర్‌లో..



ఇంద్రవెల్లి: కేస్లాగూడలో..



నేరడిగొండ: కుమారిలో..



ఇచ్చోడ: పాదయాత్రగా వెళ్తున్న భక్తులు

తొలి ఏకదశి పూజలు

జిల్లా కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో తొలి ఏకదశి పండుగను గురువారం ఘనంగా జరుపుకొన్నారు. ఉదయం నుంచే ఆలయాలు కిటకిటలాడాయి. పాడిపంటలు, పిల్లపాపలతో సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహించారు.

– ఇంద్రవెల్లి/నేరడిగొండ/ బోథ్/గుడిహత్నూర్/ఇచ్చోడ



ఇంద్రవెల్లి: శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



గుడిహత్నూర్: దిండీ ఊరేగింపులో పాల్గొన్న సుహాసినీరెడ్డి, భక్తులు

అందని కంప్యూటర్ విద్య



పాఠశాలలో నిరుపయోగంగా కంప్యూటర్లు

- నిరుపయోగంగా కంప్యూటర్లు
- బోధించేందుకు శిక్షకులు కరువు

తలమడుగు: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యానందించాలని ఉద్దేశంతో ప్రభుత్వ లక్షల రూపాయలు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ విద్యను ప్రారంభించింది. ప్రతీ పాఠశాలకు 11 కంప్యూటర్లు, స్కానర్, ప్రింటర్, ఇంటర్నెట్, సౌకర్యం కల్పించింది. అయితే పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో కంప్యూటర్ విద్య అందని ద్రాక్షగా మారింది. మండలంలోని తలమడుగు, బరంపూర్, కుచలపూర్, సుంకిడి, ఖోడద్ గ్రామాల పాఠశాలలకు గతంలో కంప్యూటర్లు అందజేసింది. కాని శిక్షకులు లేక నిరుపయోగంగా మారాయి. దీంతో విద్యార్థులు కంప్యూటర్ విద్యకు దూరమవుతున్నారు. ప్రస్తుత సమాజంలో పోటీ ప్రపంచంలో కంప్యూటర్ విద్య విద్యార్థులకు ఎంతో అవసరం. అయినా.. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి కంప్యూటర్ విద్యను అందించేందుకు శిక్షకులను నియమించాలని విద్యార్థులు కోరుతున్నారు.

సిబ్బందిని నియమించాలి



పాఠశాలలో కంప్యూటర్ విద్యను నేర్పించే సిబ్బందిని నియమించాలి. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో కంప్యూటర్ విద్య చాలా అవసరం. ప్రభుత్వ పాఠశాలలో లక్షల రూపాయలు వెచ్చించి కంప్యూటర్లు అందించడం జరిగింది. శిక్షకులు లేక నిరుపయోగంగా మారాయి.

– నాగరం అశోక్, ఏఐఎస్ఎఫ్, జిల్లా ఉపాధ్యక్షుడు

అధికారుల దృష్టికి తీసుకెళ్తాం

గతంలో పాఠశాలలకు కంప్యూటర్లు, ప్రింటర్, స్కానర్లను ప్రభుత్వం అందించింది. శిక్షకులను ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో నిరుపయోగంగా మారాయి. కొన్ని పని చేయడం లేదు. ఈవిషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే కంప్యూటర్ విద్య అందిస్తాం.

– నారాయణ, ఎంఈవో

బాధ్యతలు స్వీకరించిన సీఐ రామకృష్ణ

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ సీఐగా రామకృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన సీఐ సైదారావు ఆదిలాబాద్‌కు బదిలీపై వెళ్లారు. జైనూర్ సీఐగా విధులు నిర్వర్తిస్తున్న రామకృష్ణ ఉట్నూర్ సీఐగా బాధ్యతలు చేపట్టారు. శాంతిభద్రత పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని, నేరాల అదుపునకు ప్రజలు సహకరించాలన్నారు. ఉట్నూర్ ఎస్సై భరత్ సుమన్, పోలీసు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

విద్యార్థినులకు వైద్య పరీక్షలు

ఇచ్చోడ: మండలంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల్లో గురువారం వైద్యాధికారి సాగర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 25 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. శిబిరంలో హెల్త్ అసిస్టెంట్ రాజ్‌కిరణ్‌రెడ్డి, సుభాష్, ఏఎన్ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

ఆదిలాబాద్‌టౌన్: ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు సునీల్ చౌహాన్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మాధవ సేవా సమితి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. 8 ఏళ్లుగా పదోన్నతులు, ఐదేళ్లుగా బదిలీలు లేక ఉపాధ్యాయులు నిరాశతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు కేసుల పేరుతో ప్రభుత్వం తాత్సారం చేయడం తగదన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వలభోజు గోపీకృష్ణ, బచ్చు నారాయణ, మెట్పల్లి గోపాలకృష్ణ, మెస్రం రాజ్‌కుమార్, గోమంత్ రెడ్డి, శంకర్ రెడ్డి, గోపాల్, సంతోశ్, సురేష్ పాల్గొన్నారు.

‘దుండగులను కఠినంగా శిక్షించాలి’



ఇంద్రవెల్లి: నినాదాలు చేస్తున్న నాయకులు

ఉట్నూర్‌రూరల్: ఉత్తరప్రదేశ్‌లోని దేవ్‌బంద్‌లో భీమ్ ఆర్మీచీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ రావణ్‌పై కాల్పులు జరిపిన దుండగులను కఠినంగా శిక్షించాలని భీమ్ ఆర్మీ తెలంగాణ రాష్ట్ర సభ్యుడు గాయక్‌వాడ్ భరత్ డిమాండ్ చేశారు. గురువారం ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. చంద్రశేఖర్‌పై దాడిని ఖండిస్తూ.. ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. నాయకులు ధన్‌రాజ్, కరీం, బాబా సాహెబ్, శుభం, అతీశ్, యువరాజ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని దేవ్‌బంద్ గ్రామంలో భీం ఆర్మీ జాతీయ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆజాద్‌పై కాల్పులు జరిపిన దుండగులను కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ కమిటీ మండల అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు పరత్‌వాగ్ దత్తాలు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రశ్నించే గొంతులపై మతోన్మాదులు దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు వాగ్మారే కామ్‌రాజ్, సూర్యవంశీ ఉత్తం, సోన్‌కాంబ్లే బాబాసాహెబ్, కాంబ్లే బాలాజీ, జితేందర్, దత్తా, విక్రమ్, అతిష్, అజయ్, రోషన్, శేఖర్ పాల్గొన్నారు.

సాయిచంద్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

ఇంద్రవెల్లి: ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ గుండెపోటుతో మృతి చెందడం బాధకరమని భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడరు పరత్వాగ్ దత్త అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. సాయిచంద్ పాట ఆంధ్ర పాలకుల గుండెల్లో గుబులు పుట్టించిందన్నారు. అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి వాగ్మారే కాంరాజ్, భీం ఆర్మీ మండల అధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం, సోన్‌కాంబ్లే బాబాసాహెబ్, పెందోర్ అంకుష్, సోమోరే నాగోరావ్, జితేందర్, దత్త, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: ప్రజాగాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ మృతిపై ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్‌సింగ్, బీఆర్ఎస్ నాయకుడు వి.నారాయణ వేర్వేరు ప్రకటనల్లో సంతాపం వ్యక్తం చేశారు. చదువుకునే రోజుల నుంచే సమాజ మార్పు కోసం సాగిన పోరాటాలు, ఉద్యమాల్లో పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు.

వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

- జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య



రైతులకు అవగాహన కల్పిస్తున్న డీఏవో పుల్లయ్య

ఆదిలాబాద్‌రూరల్: సాగులో వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య అన్నారు. గురువారం మావల మండలంలోని వాఘాపూర్ గ్రామ పంచాయతీలోని కొలాంగూడలో పర్యటించారు. రైతులకు వందశాతం సబ్సిడీపై కంది విత్తన ప్యాకెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. రైతులకు ప్రభుత్వం వందశాతం సబ్సిడీపై అందజేస్తున్న కంది విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రవీందర్, ఏఈవో గంగారెడ్డి, గ్రామస్తులు గోవర్ధన్‌రెడ్డి, నారాయణ, ఏవన్, బాపురావ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

‘దోషులను వెంటనే ఉరి తీయాలి’

గుడిహత్నూర్: ఇంద్రవెల్లి మండలం ధనోరా (బి)లో ఆదివాసీ మహిళను హత్య చేసిన వారిని ఉరితీయాలని ఆదివాసీ బిరుద్ గోండ్ తోటి కులస్తులు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పూనగూడలో తోటి యువసేన ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బాధిత మహిళ కుటుంబాన్ని ఆదుకోవాలని జూలై 3న కలెక్టర్ కార్యాలయం ఎదుట శాంతియుత ర్యాలీ, ధర్నా చేపట్టనున్నట్లు ప్రకటించారు. సమావేశంలో నాయకులు, తోటి యువసేన ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్..

విద్యుత్ తీగలు సరి చేయండి



బజార్‌హత్నూర్: మండలంలోని ఉమార్డా గ్రామ సమీపంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణం వద్ద విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయి. యువకులు ఆటలు ఆడే సమయంలో విద్యుత్ తీగలు తగిలి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి విద్యుత్ తీగలను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

– సంబంధిత అధికారి: రవికుమార్, ఏఈ విద్యుత్ శాఖ, ఫోన్: 99633 13643

పోడు పట్టాల వివరాల సేకరణ



వివరాలు సేకరిస్తున్న ఏఈవో శంకర్

తాంసి: రాష్ట్ర ప్రభుత్వం ఏళ్లుగా సాగు చేసుకుంటున్న గిరిజన భూములకు పోడు పట్టాలను నేడు అందజేయనుంది. అలాగే రైతుబంధు పథకం కింద సాయం కూడా అందించనుంది. ఇందులో భాగంగా రైతుల వివరాలను వ్యవసాయాధికారులు సేకరిస్తున్నారు. గురువారం భీంపూర్ మండలంలోని బెల స్రీరాంపూర్ గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో ఏఈవో శంకర్ పోడు పట్టాలు అందనున్న రైతుల యొక్క ఆధార్‌కార్డు, బ్యాంకు వివరాలను రైతుల నుంచి తీసుకున్నారు. గ్రామానికి చెందిన 17 మంది రైతులకు పోడు పట్టాలు అందనుండగా.. వారి నుంచి రైతుబంధు సాయం కోసం వివరాలను తీసుకున్నారు. వారివెంట సర్పంచ్ శంకర్, రైతులు సంతోశ్, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

బోథ్: నియోజకవర్గంలో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని మండల స్వల్పకాలిక విస్తారక్ వంగవీటి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుభాష్ సూర్య, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొర్లరాజు యాదవ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు అశోక్ రెడ్డి, తూము సూర్యం, గంగయ్య, బోరె రవీందర్, రవితేజ, ఒస సాయికుమార్ పాల్గొన్నారు.